**All India Inter-University Ball Badminton Tournament for Women-2017-18**

Inaugurated by

# Sri Ganta Srinivasa Rao

Hon'ble Minister for Human Resources Development
Govt. of Andhra Pradesh

05.02.2018

ద్రావిడ విశ్వవిద్యాలయంలో ఫిబ్రవరి 5వ తేదీన అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల మహిళా బాల్ బ్యాడ్మింటన్ పోటీల 2017-18ను అట్టహాసంగా ప్రారంభించారు. సోమవారం ఉదయం 10.30 గంటలకు వివిధ విశ్వవిద్యాలయాల నుండి విచ్చేసిన క్రీడాకారుల మార్చ్‌పాస్ట్‌తో ప్రారంభమైంది. ఈ ప్రారంభ కార్యక్రమానికి ముఖ్య అతిథిగా రాష్ట్ర ప్రభుత్వ ఉన్నత విద్యా శాఖా మంత్రి (హెచ్‌ఆర్‌డి) శ్రీ గంటా శ్రీనివాసరావు గారు క్రీడాకారుల గౌరవ వందనాన్ని స్వీకరించారు. అనంతరం వర్శిటీ ఓపెన్ ఎయిర్ స్టేడియంలో ప్రారంభ సభలో ఆయన పాల్గొని జాతీయ జెండాను ఆవిష్కరించారు. అదేవిధంగా ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు అఖిలభారత విశ్వవిద్యాలయాల అసోసియేషన్ జెండాను ఆవిష్కరించారు. వర్శిటీ ఉపాధ్యక్షులు ఆచార్య ఇ.సత్యనారాయణ గారు ద్రావిడ విశ్వవిద్యాలయ జెండాను ఆవిష్కరించారు.

అనంతరం ప్రారంభ సభలో వర్శిటీ రిజిస్ట్రార్ ఆచార్య బి.తిరుపతిరావు అతిథులను ఉద్దేశించి స్వాగతం పలికారు. మొదటగా ఎమ్మెల్సీ గౌనివారి శ్రీనివాసులు గారు మాట్లాడుతూ.... అఖిల భారత అంతర్ విశ్వవిద్యాలయాల మహిళా బాల్ బ్యాడ్మింటన్ టోర్నమెంటును కుప్పం ద్రావిడ విశ్వవిద్యాలయంలో నిర్వహించడం గర్వకారణంగా ఉందన్నారు. ఎన్‌టిఆర్ మానసపుత్రిక అయిన ద్రావిడ విశ్వవిద్యాలయాన్ని నాలుగు రాష్ట్రాల కూడలి అయిన కుప్పంలో నెలకొల్పిన ఘనత ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారికే దక్కిందన్నారు.

రాష్ట్ర శాప్ పూర్వ ఛైర్మన్ శ్రీ పి.ఆర్.మోహన్ గారు మాట్లాడుతూ.... కుప్పంలో ద్రావిడ విశ్వవిద్యాలయం నెలకొల్పడం కుప్పం ప్రజల అభివృద్ధి కొరకు అని, కుప్పంలో ఈ టోర్నమెంటు జరగడం చాలా గొప్ప విషయమన్నారు. ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు టెక్నాలజీని బాగా ప్రమోట్ చేస్తున్నారని తెలిపారు.

ద్రావిడ వర్శిటీ వీసీ ఆచార్య ఇ.సత్యనారాయణ గారు మాట్లాడుతూ.... విశ్వవిద్యాలయ అభివృద్ధిలో ముఖ్యమంత్రి చంద్రబాబునాయుడు గారు ఇచ్చిన ప్రోత్సాహం, గంటా శ్రీనివాసరావు గారు ఇచ్చిన ప్రోత్సాహం ఎనలేనిదన్నారు. విశ్వవిద్యాలయం ఆర్థిక ఇబ్బందుల్లో ఉన్న విషయాన్ని ముఖ్యమంత్రి గారి దృష్టికి తీసుకెళ్ళగా, ముఖ్యమంత్రి, విద్యా శాఖామంత్రి గారు సానుకూలంగా స్పందించి రూ.10 కోట్లగా ఉన్న బడ్జెట్‌ను రూ.20.2 కోట్లకు పెంచడం జరిగిందన్నారు. విశ్వవిద్యాలయంలో సగంలో ఆగిపోయిన భవనాలను పూర్తి చేయడానికి గాను వన్‌టైమ్ బ్లాక్ గ్రాంటును కోరడం జరిగిందని, ఈ విషయంపై సైతం సానుకూలంగా స్పందించారని తెలియజేశారు. విశ్వవిద్యాలయ అభివృద్ధిని గురించి, వర్శిటీలో ఉన్న లోటుపాట్లు గురించి ఉన్నత విద్యా శాఖా మంత్రి గంటా శ్రీనివాసరావు గారు తరచూ అడిగి తెలుసుకుంటున్నారని తెలిపారు.

రాష్ట్ర ఉన్నత విద్యా శాఖా మంత్రి (హెచ్‌ఆర్‌డి) శ్రీ గంటా శ్రీనివాసరావు గారు మాట్లాడుతూ.... ద్రావిడ విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న ఇంతటి గొప్ప కార్యక్రమానికి ఆహ్వానించడం సంతోషంగా ఉందన్నారు. కుప్పంను నాలెడ్జ్ హబ్‌గా తీర్చిదిద్దడానికి ముఖ్యమంత్రి చర్యలు తీసుకుంటున్నారన్నారు. తెలుగుదేశం ప్రభుత్వం క్రీడలను ప్రోత్సహిస్తోందన్నారు. క్రీడలకు ప్రత్యేకంగా బడ్జెట్‌ను కేటాయిస్తోందని తెలిపారు. ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు గారి నాయకత్వంలో రాష్ట్రాన్ని నాలెడ్జ్ స్టేట్, ఎడ్యుకేషన్ హబ్‌గా తీర్చిదిద్దేందుకు

ప్రయత్నిస్తున్నానన్నారు. అందులోభాగంగా విద్య కోసమే రాష్ట్ర బడ్జెట్‌లో 15 శాతం బడ్జెట్‌ను కేటాయించడం జరిగిందన్నారు. విద్యార్థులకు విలువలతో కూడిన విద్యను అందించాలని కోరారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల్లో జాతీయ, అంతర్జాతీయ స్థాయిలో రాణించిన క్రీడాకారులకు ప్రత్యేకంగా రెండు శాతం రిజర్వేషన్‌ను కల్పించడం జరుగుతుందన్నారు. అంతేకాకుండా వారికి మార్కుల్లో కూడా వెయిటేజీని ఇవ్వడం జరుగుతుందన్నారు. క్రీడలు ఆడటంతో విద్యార్థులకు శారీరక ధారుఢ్యంతో పాటు మానసికోల్లాసం పెరుగుతుందన్నారు. క్రీడల కోసం రాష్ట్ర ప్రభుత్వం అధికంగా బడ్జెట్‌ను కేటాయిస్తోందన్నారు. విద్యార్థులు నిర్దేశించుకున్న లక్ష్యాన్ని చేరుకునేందుకు ప్రణాళికాబద్ధంగా వెళ్లాల్సిన అవసరం ఎంతైనా ఉందన్నారు. గాంధీజీ గారు చెప్పినట్లుగా కృషి నీ ఆయుధమైతే విజయం మీ సొంతమవుతుందన్న సూక్తిని ప్రతి ఒక్క విద్యార్థి పాటించాలన్నారు. ప్రతి విద్యార్థి తాను పుట్టిన ఊరు, జిల్లా, రాష్ట్రం, దేశం గర్వించేలా పేరు ప్రతిష్టలు తీసుకొచ్చేందుకు కృషి చేయాలన్నారు. ఎంతో ప్రాముఖ్యమున్న ద్రావిడ విశ్వవిద్యాలయాన్ని అభివృద్ధి చేసేందుకు అన్ని విధాలా సహకరిస్తామన్నారు. అనంతరం డీన్ అకడమిక్ అఫైర్స్ ఆచార్య ఎస్. పెంచులయ్య వందన సమర్పణ చేశారు.

అనంతరం మంత్రి గంటా శ్రీనివాసరావు గారు సభా ప్రాంగణం నుండి క్రీడా ప్రాంగణానికి వెళ్ళి అఖిల భారత బాల్‌బ్యాడ్మింట్ పోటీలను ప్రారంభించారు.

ఈ కార్యక్రమంలో రెక్టార్ ఆచార్య జి. బాలసుబ్రమణియన్‌తో పాటు పీఠాధిపతులు, శాఖాధిపతులు, బోధన, బోధనేతర సిబ్బంది, పరిశోధక విద్యార్థులు, విద్యార్థినీ విద్యార్థులు, క్రీడాకారిణిలు పాల్గొన్నారు.








Guest of Honour
Sri P.R.Mohan
SRI GANTA SRINIVASA RAO
SRI GOWNIVARI SREENIVASULU




DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam - 517 426, A.P.
Inaugural Function
Sri P.R.Mohan
SRI P.R. MOHAN
Prof. B.TIRUPATI RAO


DRAVIDIAN UNIVERSITY
Srinivasavanam, Kuppam - 517 426, A.P.
Inaugural Function
All India Inter-University Ball Badminton Tournament for Women - 2017-18
Sri Ganta Srinivasa Rao
Sri Gownivari Sreenivasulu
Sri P.R.Mohan
Prof. E. Sathyanarayana
SRI P.R. MOHAN


Srinivasavanam, Kuppam
Inaugural Function
All India Inter-University Ball Badminton Tournament for
Sri Ganta Srinivasa Rao
Prof. E. Sathyanarayana


DRAVIDIAN UNIVERSITY
All India Inter-University Ball Badminton Tournament for Women - 2017-18
Sri P.R.Mohan


Srinivasavanam, Kuppam - 517 426, A.P.
Inaugural Function
Sri P.R.Mohan
SRI GANTA SRINIVASA RAO
SRI GOWNIVARI SREENIVASULU


SRI P.R. MOHAN
SRI GOWNIVARI SREENIVASULU


SRI P.R. MOHAN





